మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :134 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 10-10-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఆ తర్వాతే జాబ్ నోటిఫికేషన్లు..



**నమస్తే హైదరాబాద్ :** సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏకసభ్య కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించినంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏకసభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏకసభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏకసభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

తెలంగాణలో బీసీ సామాజిక, ఆర్థిక, కుల సర్వే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై బిహార్, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలు అనుసరించిన విధానాలను అధికారులు వివరించారు. బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వే చేపట్టేందుకు అవసరమైన యంత్రాంగం తమ వద్ద లేనందున, రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఓ నిర్ణయం తీసుకోవాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

## నిష్క్రమించిన వ్యాపార దిగ్గజం..
## రతన్ టాటా కన్నుమూత



**నమస్తే హైదరాబాద్ :** వ్యాపార దిగ్గజం టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. గత కొన్ని రోజులు ముంబయిలోని ఓ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గత కొన్నిరోజులుగా ముంబయిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రతన్ టాటా మరణించిన విషయాన్ని హర్ష గొయెంకా ఎక్స్ వేదికగా అధికారికంగా ప్రకటించారు.వ్యాపార సామ్రాజ్యంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు రతన్ టాటా. కేవలం వ్యాపారంలోనే కాకుండా దాతృత్వంలో కూడా తనకు ఎవరు సాటిలేరని నిరూపించుకున్నారు రతన్ టాటా. రతన్ టాటా ఎంతో ఉదారమైన వ్యక్తి. 86ఏళ్ల రతన్ టాటా 28 డిసెంబర్ 1937న జన్మించారు. విదేశాల్లో చదువు పూర్తయిన తర్వాత రతన్ టాటా మొదట టాటా గ్రూప్ కంపెనీ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా చేరారు. ఆ తర్వాత కొన్ని నెలలపాటు జంషెడ్‌పూర్‌లోని టాటా ప్లాంట్‌లో శిక్షణ తీసుకున్నారు.. శిక్షణ పూర్తయిన తర్వాత, రతన్ టాటా తన బాధ్యతలను నిర్వహించడం ప్రారంభించాడు. మొదట టాటా గ్రూప్‌లో అసిస్టెంట్‌గా చేరారు. రతన్ టాటా..1991 మార్చి నుండి డిసెంబర్ 2012 వరకు టాటా సన్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా.. టాటా గ్రూప్‌ను నడిపించారు. 2008లో, రతన్ టాటాను భారత ప్రభుత్వం దేశం రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌తో సత్కరించింది.

## త్వరలో విద్యుత్ శాఖలో భారీగా ఉద్యోగాలకు నోటిఫికేషన్:




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 9: తెలంగాణ విద్యుత్ శాఖలో త్వరలోనే భారీగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ మేరకు ఉద్యోగ ప్రకటన ఇవ్వనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ ఈ నోటిఫికేషన్ కింద భర్తీ చేస్తామని అన్నారు. తాజాగా ఆయన ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ..త్వరలోనే విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీకి భారీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు. పదేళ్లుగా నిలిచిన పదోన్నతులను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలు 1912 నంబర్‌కు కాల్ చేయాలని 2లో

## నేడే సీఎం రేవంత్ చేతుల మీదగా డీఎస్సీ నియామక పత్రాల అందజేత..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, అక్టోబర్ 9: తెలంగాణ డీఎస్సీ నియామక ప్రక్రియ వడివడిగా సాగుతోంది. ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ విడుదల చేసిన సర్కార్.. 1:3 నిష్పత్తిలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ లిస్టను ప్రకటించింది. ఇక వారందరికీ అన్ని జిల్లాల్లో అక్టోబర్ 5 నాటికే వెరిఫికేషన్ పూర్తి చేసింది. డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు బుధవారం (అక్టోబరు 9న) సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యాశాఖ నియామక పత్రాలు అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తుంది. దసరా సెలవులు ముగిసేలోపు పోస్టింగులు కూడా ఇవ్వనుంది. మెరిట్ ఆధారంగా ఏ పాఠశాలలో పనిచేయాలో డీఈవోలు ఉత్తర్వులు ఇస్తారు. నియామకపత్రాల అందజేత కార్యక్రమం ముగిసిన వెంటనే కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నారు.ఇక రాష్ట్రంలో విద్యా సంస్థలకు దసరా సెలవులు అక్టబరు 14తో ముగియనున్నాయి. సెలవులు ముగిసే నాటికి జిల్లాల వారీగా కౌన్సెలింగ్ పూర్తిచేసి, పోస్టింగులు ఇస్తామని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. కోర్టు కేసుల కారణంగా కొన్ని జిల్లాల్లో స్పెషల్ ఎడ్యుకేటర్లు, పీఈటీ పోస్టులకు ఎంపికైన వారికి నియామకపత్రాలను అక్టోబరు 9న ఇవ్వడానికి వీలుకాదని అన్నారు. ఒక రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 10 వేల మందికి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేయాల్సి ఉన్నందున డీఈవోల ఆధ్వర్యంలో 60 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నారు. కొందరు అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పత్రాలను అందజేస్తారు. ఎంపికైన అభ్యర్థులు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియానికి వచ్చేందుకు అక్టోబరు 9న ఆయా కలెక్టరేట్ల నుంచి బస్సులు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఎంపికైన వారిలో పాలిచ్చే తల్లులు, గర్భిణులు, దివ్యాంగులు ఉంటే వారి వెంట ఒకరిని వెంట తెచ్చుకోవడానికి అవకాశం కల్పిస్తున్నారు.

## రూట్ మార్చిన హైడ్రా.. పడగొట్టుడే కాదు..!



**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వ ఆస్తుల రక్షణ, అక్రమ నిర్మాణాలు, చెరువుల కబ్జాలపై ఉక్కుపాదం మోపుతూ..హైదరాబాదే కాదు దేశమంతా మార్మోగిన హైడ్రా కొన్నాళ్లుగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లింది. తాజాగా నగరంలో వరదలు, కారణాలు, తీసుకోవాల్సిన పరిష్కార చర్యలపై అధ్యయనం ప్రారంభించారు హైడ్రా కమిషనర్. బెంగళూరులో అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. బెంగళూరుకు చెందిన ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ కేంద్రం మాజీ డైరెక్టర్ డా. జీఎస్ శ్రీనివాస్ రెడ్డి,ఇతర అధికారులతో రంగనాథ్ సమావేశం అయ్యారు. హైదరాబాద్ హైడ్రా కార్యాలయంలో జరిగిన సమావేశంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు అధికారులు. బెంగళూరులో అమర్చిన సెన్సార్‌ల ప్రయోజనాలతో పాటు నాలాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బెంగళూరుతో పాటు.. దేశంలోని ఇతర పట్టణాల్లో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసి సమన్వయంతో మెరుగైన వ్యవస్థను రూపొందించాలని నిర్ణయించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ప్రస్తుతం నగరంలో అనుసరిస్తున్న డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విధానాలను మరింత సమర్థవంతంగా, సమన్వయం ముందుకెళ్లాలని అధికారులకు సూచించారు. వాతావరణ కాలుష్యం, ఇతర కారణాలతో భారీ వర్షాలు పడే సమయంలో ఇబ్బందులు ఎదురవ్వకుండా.. ప్రాంతాలవారీగా వెదర్ రిపోర్టు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డివిజన్ల వారీ వెదర్ స్టేషన్ల నుంచి సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రోడీకరించి వర్షపాత నమోదు, వరద ముప్పును అంచనా వేసి ప్రజలకు చేరవేయాలని నిర్ణయించారు. రోడ్లపై వర్షపు నీరు ప్రవహించకుండా ఎక్కడికక్కడ కాలువల్లోకి చేరేలా చూడాలని వరదల సమయంలో ప్రజల్ని అప్రమత్తం చేయడం, సురక్షిత ప్రాంతాలకు తరలించడం కూడా హైడ్రానే చూసుకోవాలని నిర్ణయించారు. చెరువులన్నీ అలుగుల ద్వారా గొలుసుకట్టు చెరువులతో వరద సాఫీగా ముందుకెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు హైడ్రా కమిషనర్.

## ఉద్యోగుల శాలరీలపై తెలంగాణలో పొలిటికల్ వార్




2లో

## హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగ అరెస్ట్.. తీవ్ర ఉద్రిక్తత..!

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పూర్తి చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలు ఎలా భర్తీ చేస్తారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని.. ఎమ్మార్పీఎస్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. హైదరాబాద్ పార్శీగుట్టలో ఉన్న ఎమ్మార్పీఎస్ భవనం నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు.. శ్రేణులతో కలిసి బయలు దేరిన మందకృష్ణ మాదిగను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకున్నా సరే తమ ర్యాలీని కొనసాగిస్తామంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. 2లో

# త్వరలో విద్యుత్ శాఖలో భారీగా ఉద్యోగాలకు నోటిఫికేషన్:

సూచించారు. ఇటీవల వరదలకు నష్టపోయిన ప్రజలను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. వరదల సమయంలో శ్రమించిన విద్యుత్ సిబ్బందికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇక విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేస్తామని, దసరా కంటే ముందుగానే పెండింగ్ బకాయిలు విడుదల చేస్తామని ఆయన తెలిపారు.

# హైదరాబాద్‌లో మంద కృష్ణ మాదిగ అరెస్ట్.. తీవ్ర ఉద్రిక్తత..!

ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం.. మందకృష్ణ మాదిగను గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించగా.. ఎమ్మార్పీఎస్ శ్రేణులను నగరంలోనే వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. వర్గీకరణ చేయకుండానే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్న నేపథ్యంలో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయ నియామక పత్రాలు ఇవ్వడంపై మందకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియ ఎలా చేపడతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## ఉద్యోగుల శాలరీలపై తెలంగాణలో పొలిటికల్ వార్

తెలంగాణలోని అధికార కాంగ్రెస్‌ను అనేక అంశాల్లో టార్గెట్ చేస్తున్న బీఆర్ఎస్%ూ% పలు విభాగాల్లోని ఉద్యోగులకు ఇప్పటికీ జీతాలు అందలేదని సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్‌కు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది కనిపించడం లేదా..? అని ప్రశ్నించారు. దండగమారి పాలనలో పండుగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఐదారు నెలలుగా జీతాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 నెలల్లో తెచ్చిన రూ. 80 వేల కోట్లు అప్పులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు.

## మాత నిమిషాంభిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగిరెడ్డి పద్మారెడ్డి -ఉషారాణి దంపతులు..



నమస్తే హైదరాబాద్ (బోడుప్పల్): దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని నిమిషాంబికదేవి ఆలయంలో ఏడవ రోజున అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి -ఉషారాణి దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కార్పొరేటర్ దంపతులకు ఆశీర్వాదములు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి అశిస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసిన కడియం రామచంద్రయ్య



నాగారం, నమస్తే హైదరాబాద్ :(అక్టోబర్ 9) దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి భవాని మాత దీక్షలో ఉన్న బండి సంజయ్ ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గం ఇన్చార్జి కడియం రామచంద్రయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి బజ్రంగి ప్రసాద్ యాదవ్,రాష్ట్ర బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి, సామ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన విద్యఫౌండేషన్




హనమకొండ, అక్టోబర్ 9 (నమస్తే హైదరాబాద్) విద్యఫౌండేషన్ ఆధ్వర్యంలో సంగెం మండలానికి చెందిన నిరుపేద విద్యార్థి బొమ్మగాని నాగరుత్విక్ గౌడ్ కు స్టడీమెటీరియల్ నిమిత్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్, సలహాదారులు గురిజాల తిరుపతి రెడ్డి రూ. 10,000 చెక్కును అందజేశారు. వడ్డేపల్లిలోని ఒయాసిస్ అనాథశ్రమంలో జరిగిన కార్యక్రమంలో మహేందర్ మాట్లాడుతూ అనారోగ్యంతో నాగరుత్విక్ తండ్రి వినోద్ కుమార్ మరణించడంతో కుటుంబం ఆర్థికపరిస్థితి దెబ్బతిన్నదని తెలుసుకున్న ఫౌండేషన్ విద్యార్థికి చేయూతనిచ్చిందని తెలిపారు. సమావేశంలో ఫౌండేషన్ కార్యదర్శి కలకోట్ల నరేందర్, సభ్యులు ఉదయశ్రీ ప్రభాకర్, కూరపాటి రమేష్, ప్రభాకర్, స్వరూప, బుచ్చయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు డివిజన్ లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ..



నమస్తే హైదరాబాద్, (శేరిలింగంపల్లి న్యూస్) : సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని పీఏసీ చైర్మన్ ,శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శేరిలింగంపల్లి,కొండాపూర్, గచ్చిబౌలి డివిజన్ల అభివృద్ధి లో భాగంగా రూ. 5 కోట్ల 10 లక్షల 15 వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణం ,లింక్ రోడ్డు నిర్మాణం బాక్స్ కల్వర్ట్ నిర్మాణము పనులకు ఆయా డివిజన్ ల కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే అరికపూడి



గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లో పాపిరెడ్డి కాలనీ, నల్లగండ్ల, సెంట్రల్ పార్క్ ఫేస్ 1, సెంట్రల్ పార్క్ ఫేస్ 2 కాలనీలలో రూ.1 కోటి 95 లక్షల 25 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్లు లింక్ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణం పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి,కొండాపురి డివిజన్ లో పరిధిలోని ప్రేమ్ నగర్ బి బ్లాక్ సఫారీ నగర్ కాలనీలలో రూ.1 కోటి 27 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు గౌరవ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి అదేవిధంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలో రాయదుర్గం, గౌల్ దొడ్డి, కేశవ నగర్, గోపన్ పల్లి ,గోపన్ పల్లి వికర్ సెక్షన్, అవంతిక గోదావరి హోమ్స్ కాలనీలలో రూ.1 కోటి 87 లక్షల 90 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతీ డివిజన్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపటమే తన లక్ష్యమని , ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి తోడ్పాటుతో అధిక నిధులు మంజూరు చేయిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ లో సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్, సత్య ఎనక్లేవ్, భవాని పురం కాలనీలలో రూ.1 కోటి రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజల సౌకర్యం కోసం ఎన్నో మౌలిక సదుపాయాల కల్పనను చేపట్టినట్లు, ప్రతీ వీధికి వీటిని విస్తరించే వరకు తాను శ్రమిస్తూనే ఉంటానని ఆయన స్పష్టం చేశారు. సౌకర్యవంతమైన రహదారులు, మురుగునీరు నిల్వలేని దారులు, ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న - టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మరియు అల్లాపూర్ డివిజన్, గణేష్ నగర్ కాలనీ లో పన్నాల రాజశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ నవ దుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గ మాత మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆపదల నుండి ఆదుకునే దుర్గామాత అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో విరాజిల్లాలని, ఆధ్యాత్మిక భావాలు, దైవ చింతన సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని, ప్రతి ఒక్కరు భక్తి భావాలను అలవర్చుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రజలందరికీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు భారతమ్మ, తూము కొండల్, అరుణ్ గౌడ్, బాల, గోవింద్, కృష్ణ, మోహిత్ మరియు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్ ) సైబరాబాద్ కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో గురువారం నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో సైబర్ క్రైమ్ డీసీ పి.బి. శ్రీబాలా దేవి , ఎస్ బి డీసీపీ సాయిశ్రీ ,విమెన్ అండ్ చైల్ సేఫ్టీ వింగ్ సృజన కర్ణం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంబరాలలో పలు సెక్షన్ల సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో పాల్గొని బతుకమ్మ ఆట ఆడి పాడారు. ఈ సందర్భంగా సైబరాబాద్ డీసీపీ మాట్లాడుతూ... బతుకమ్మ సంబురాల్లో పోలీసు కుటుంబ సభ్యులందరినీ కలిసినందుకు, వారి కుటుంబసభ్యులతో బతుకమ్మ ఆడటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అన్నారు. సిబ్బంది అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, జాయింట్ సిపి (ట్రాఫిక్)డి . జోయెల్ డేవిస్, సైబర్ క్రైమ్ డీసీపీ బి.



శ్రీబాలాదేవి, షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ సునీత, సీఏవో అడ్మిన్ గీత తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# డా. కొరదలా నరేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ): బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. కొరదలా నరేష్ కు రాష్ట్ర స్థాయి నాయకుల నుంచి నిజయోజక వర్గ నాయకుల వరకు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్బంగా నరేష్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ శ్రేణుల ను ఉద్దేశించి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ జి.ఎచ్. ఎం. సి పిఠాన్ని కైవసం చేసుకోవడానికి భూతు లెవల్ వరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని బిజెపి నాయకులకు తెలియజేయడం జరిగింది. గ్రేటర్ లో బిజెపి కీ గతంలో లోనే మంచి సీట్లు సాధించడమే కొద్దిలో అవకాశాన్ని కోల్పోయామని ఈరోజు సారి ఖచ్చితంగా జి. ఎచ్. ఎం. సి ని కైవసం చేసుకోవాలని సూచించడం జరిగింది. బుధవారం జరిగిన కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, బిసి మోర్చా నాయకులు దుర్గా ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు భూపాలరెడ్డి, నర్సింగరావు సీనియర్ నాయకులు పర్వతాలు, యాదవ్, మనోజ్, జిల్లా అధికార ప్రతినిధి వేణు యాదవ్, సాయి, రాజిరెడ్డి శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) : కె పి హె చ్బి డివిజన్ లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా టెంపుల్ బస్టాప్ లో ప్రతిష్టించిన అమ్మవారి మండపంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ఫణి కుమార్,రేష్మా, చోట మొయిజ్, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సర్వసభ్య సమావేశంలో డివిజన్ సమస్యలపై చర్చించిన కార్పొరేటర్



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సాధారణ సమావేశం లో 2వ డివిజన్ లోని సమస్యలపై కార్పొరేటర్ డాక్టర్. సుభాష్ నాయక్ చర్చించడం జరిగింది 2వ డివిజన్ లోని డ్రైనేజ్ సమస్యలు, సీసీ రోడ్స్ మరియు ఎస్ ఎన్ డి పి పనులు గురించి మరియు కాకతీయ కాలనీ రోడ్డు నెంబర్ 2 కమాన్ నుండి ధరణి కాలనీ వరకు హెచ్ఎం డబుల్ ఎస్ వాటర్ లికేజీ గురంచి మరియు ధరణి కాలనీ లో పెండింగ్ లో ఉన్న వాటర్ లైన్,డివిజన్ లో 6 వాటర్ టి జంక్షన్ లు ఏర్పాటు చేయాలనీ కోరడమైనది అలాగే సమావేశం లో క్రింద తెలుపబడిన కాలనీల లో ఉన్న డెవలప్మెంట్ పనులపై చర్చించారు 1) ఎస్ వి. కాలనీలో తిరుమల అపార్ట్మెంట్ నుండి ఎంకెబిఆర్ 40 ఫీట్ల రోడ్డు రోడ్డు వరకు సీసీ, అండర్ గ్రౌండ్ పైప్ లైన్ 25లక్షలు తీర్మానం చేయడం జరిగింది. 2)కమలానగర్ కాలని లో రాజు ఇంటి నుండి మల్లారెడ్డి ఇంటి వరకు 17 లక్షలు సీసీ రోడ్డు కు తీర్మానం చేయడం జరిగింది. 3)ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ లో రఘురాంరెడ్డి ఇంటి నుండి బాలాజీ అపార్ట్మెంట్ వరకు 12లక్షలు సీసీ రోడ్డు తీర్మానం చేయడం జరిగింది, 4)ఈస్ట్ శ్రీసాయి నగర్ చెప్పుల కంపెనీ నుండి బాలాజీ అపార్ట్మెంట్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ 7లక్షలు తీర్మానం చేయడం జరిగింది. 5)సౌత్ పంచవటి కాలనీలో రోడ్డు %చీశీ% 3 నుండి వెంకటేశ్వర్లు ఇంటి వరకు మరియు బాపి రెడ్డి ఇంటి నుండి ప్రియ అపార్ట్మెంట్ బ్యాక్ వరకు 12,లక్షలు సీసీ రోడ్డు కు తీర్మానం చేయడం జరిగింది. 6) కాకతీయ నగర్ మార్వెల్ హాయిట్స్ నుండి వాసు ఇంటి వరకు 10లక్షలు సీసీ రోడ్డు కు తీర్మానం చేయడం జరిగింది. 7)ధరణి కాలనీ వెంకటేష్ ఇంటి నుండి వేణు ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ గురించి 15లక్షలు తీర్మానం చేయడం జరిగింది. 8)ధరణి కాలనీ 40 ఫీట్ల రోడ్డు నుండి మల్లికార్జున ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ మరియు నాయక్ ఇంటి నుండి శేఖర్ ఇంటి వరకు 17 లక్షల తో తీర్మానం చేయడం జరిగింది. 9)బాపూజీ నగర్ కాలనీలో 18 లక్షల రూపాయలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ కి తీర్మానం చేయడం జరిగింది. 10)ఈస్ట్ శ్రీ సాయి నగర్ కాలనీ లో ఉపేందర్ ఇంటి నుండి చెప్పుల కంపెనీ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 25 లక్షల తో తీర్మానం చేయడం జరిగింది. 11)విద్యుత్ అధికారులకు డివిజన్ లో లో వాల్టేజ్ సమస్య ఉంది కనుక రెండు ట్రాన్స్ఫరామ్స్ కేటాయించాలి అని కోరనైనది దాదాపు గా ఒక కోటి నలభై లక్షల పనులకు శ్రీకారం చుట్టాలని కోరడమైనది దీనికి పై కేటాయింపులకు గాను గౌరవ మేయర్ , డిప్యూటీ మేయర్, కమిషనర్ కి ధన్యవాదాలు తెలిపారు

# కాజీపేట రైల్వే క్వార్టర్స్ లో చండి హెూమం



కాజీపేట అక్టోబర్ 9 (నమస్తే హైదరాబాద్ ) కాజీపేట రైల్వే క్వాటర్స్ శాంతి నగర్ లో స్కందమాత అసోసియేషన్ అద్వర్యం లో మహా చండీ హెూమం మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం అంత్యంత వైభవంగా నిర్వహింపబడింది. అయ్యగారు రఘునదన్ శర్మ అద్వరియం లో స్కందమాత అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హెూమం మరియు అన్న ప్రసాద్ కార్యక్రమం



పోచారం అక్టోబర్ 9 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, శ్రీ దుర్గా భవాని మణికంఠ ఇన్ఫ్రా అండ్ కన్స్ట్రక్షన్స్ అధినేత కట్ట ఆంజనేయులు గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగగా, మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిది మక్త కొర్రెముల రోడ్డులో గల తన నివాస ప్రాంగణంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా మాత అమ్మవారికి గత ఏడు రోజులుగా విశేషమైన పూజలు నిర్వహిస్తు, బుధవారం సరస్వతి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. కుటుంబ సభ్యులు తో ప్రత్యేక పూజలు, హెూమం నిర్వహించి మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,ఘనాపూర్ మాజీ సర్పంచ్ వేముల మమతా గౌడ్,మాజీ వార్డు సభ్యులు బోజిరెడ్డి, సుధాకర్, నాగేష్ గౌడ్, సిద్దగోని నర్సిహ్మా, దుర్గా మాత మాల ధరించిన భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# పలు డివిజన్లలో అమ్మవారిని దర్శించుకున్న మేయర్ అమర్ సింగ్..



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి )పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లు 9వ,23వ,25వ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారిని ముఖ్య అతిథిగా హాజరై పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు చేసి,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం మండపం వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాదవితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిరెడ్డి,నవీన్ సాగర్,చింతల నరసింహారెడ్డి,జలంధర్ రెడ్డి, సంజీవరెడ్డి,కమిటీ సభ్యులు,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు మాజీ ఎంపీ ని ఆహ్వానించిన కార్పొరేటర్



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా నిర్వహించే బతుకమ్మ దసరా ఉత్సవాలకు ముఖ్యఅతిధిగా మాజీ ఎం.పి గడ్డం రంజిత్ రెడ్డి యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది. కార్యక్రమంలో మజర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వల్లి రమణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):124 డివిజన్ మహంకాళి నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వల్లి రమణ జన్మదిన సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ వల్లి రమణ ను శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. కార్యక్రమంలో రాజ్యలక్ష్మి, సౌందర్య, కృష్ణవేణి, పుట్టం దేవి, సురేఖ, శ్రీలత, వనజ, సరిత, పార్వతి, లక్ష్మీ, రాజేశ్వరి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి నగర్ కాలనీలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు..



**ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి కవిత దంపతులు**

**గజ మాలతో కార్పొరేటర్ దంపతులను ఘనంగా సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు**

నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 25వ డివిజన్ లోని శ్రీ సాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ యందు ప్రతిష్ఠించిన దుర్గాదేవి అమ్మవారు ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని 25వ డివిజన్ కార్పొరేటర్ దంపతులు దొంతిరి హరిశంకర్ రెడ్డి కవిత సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళ భక్తులు అందరికి తాంబూలం అందించారు. శ్రీమాతా సేవ ఉత్సవ కమిటీ సభ్యులు దొంతరి హరి శంకర్ రెడ్డి దంపతులను గజమాలతో సత్కరించారు

ఈ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని,25వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో నాయకులు డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, పెద్దలు,అందరూ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మేయర్ అమర్ సింగ్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం..

## 53 అంశాలతో కూడిన ఎజెండాకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం..



నమస్తే హైదరాబాద్ (మేడిపల్లి) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అమర్ సింగ్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 53 అంశాలతో కూడిన ఎజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగాఆమోదించింది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తిపన్నుల సవరణ:భువన్ సర్వే-2022 ప్రకారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాస గృహాలపై ఆస్తిపన్నులు సవరణ చేయడం వలన పన్నులు పెరిగాయి. ఈ కారణంగా ఇంటి యజమానులు ఇబ్బందులుపడుతున్నారనీ మేయర్ పలు సూచనలు చేశారు 2016 సంవత్సరానికి ముందుగ్రామపంచాయతీ



గృహనిర్మాణ అనుమతి కలిగిన పాత భవనాలకు ప్లాట్ ఏరియా మార్కెట్ విలువ ప్రకారం ఆస్తిపన్ను సవరించాలని కోరారు. ఈ సవరణల వల్ల పన్ను భారం తగ్గి, ఇంటి యజమానులకు కొంత ఉపశమనం కలగవచ్చని ఆశిస్తున్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పాలని మేయర్ చెప్పారు. కమిషనర్ గారిని అంబేద్కర్ విగ్రహం ఏర్పాటులో సహాయ సహకర్యాలు అందించాలని కోరారు.

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో అన్నీ వార్డులలో హెచ్ఎం డబుల్ ఎస్ %డ% ఎస్ బి విభాగము వారు ప్రస్తుతం జారీ చేస్తున్నటువంటి ఫ్లాట్ల వారీగా వాటర్ బిల్లుకు బదులుగా జి.హెచ్.ఎం.సిలో అమలవుతున్న విధముగా మీటర్ రీడింగ్ ప్రకారముగా బిల్లు జారీ చేయుటకు గాను మేయర్ హెచ్ఎండబ్ల్యూ స్ అండ్ సివరేజ్ బోర్డ్ విభాగము వారి చేత అమలు చేయుటకు కమిషనర్ ని ఆదేశించినారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రతి పార్కు యొక్క నిర్వహణ మున్సిపల్ కార్పొరేషన్ తీసుకుంటుంది. అనీ కమీషనర్ గారికి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న పార్కుల పరిరక్షణ బాధ్యతను అమలు చేయుటకు కమిషనర్ గారిని ఆదేశించినారు.

పీర్జాదిగూడ మేయర్ కమీషనర్ కౌన్సెల్ మీటింగ్ లో ప్రతి రెండు డివిజన్లకు కలిపి ఒక ఫాగింగ్ మెషీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నిర్ణయం ద్వారా దోమల నియంత్రణ మరియు ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది అని చెప్పారు.

నగరపాలక సంస్థకు స్వీపింగ్ మెషిన్ లేనందున, మేయర్ మరియు కమిషనర్ ,స్థానిక ఇంజనీరు గారిని చెత్త శుభ్రము చేయు యంత్రమును (స్వీపింగ్ మెషిన్) ఎంగేజ్ చేయుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు,కార్పొరేటర్లు,కొ ఆప్షన్ సభ్యులు, డి ఈ ఈ సాయినాథ్ గౌడ్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఎం డబుల్ ఎస్ మేనేజర్,టౌన్ ప్లానింగ్ ఏసిపి నుకన్య ,విద్యుత్,మున్సిపల్,రెవిన్యూ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## పాల్గొన్న మహిళా కార్పొరేటర్లు,ఉద్యోగులు.



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేశారు కార్యాలయం ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో మేయర్ అమర్ సింగ్,కమిషనర్ త్రిల్లేశ్వర్ రావు,కార్పొరేటర్లు పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి,కుర్ర శాలిని శ్రీకాంత్ గౌడ్,మహిళా ఉద్యోగులు, ఎస్ హెచ్ జి మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ ఆడుతూ పాటలు పాడారు. పాటలకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ కోలాటం ఆడారు

# ఈ వెజిటబుల్ తీసుకుంటే క్యాన్సర్ ముప్పు జన్మలో రాదు..



సాధారణంగా అన్ని ఇళ్లలోని వంగ గదుల్లో ఉపయోగించే కూరగాయలలో టొమాటో ఒకటి. ఇందులో విటమిన్ సి, పొటాషియం, ఫోలేట్, విటమిన్-కె పుష్కలంగా ఉంటాయి. టొమాటో అన్ని రకాల వంటలకు ప్రత్యేక రుచిని అందించడమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో ఉండే వివిధ పోషకాలు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి. అధిక రక్తపోటుకు గురయ్యే వారు కూడా ఎలాంటి భయం లేకుండా ఈ కూరగాయలను తీసుకోవచ్చు. టొమాటోలో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు పెరగదు. ఈ కూరగాయలను తీసుకోవడం వల్ల కలిగే ఇతర ఆరోగ్య ప్రయోజనాలను గురించి ఇక్కడ తెలుసుకోండి..చర్మానికి మేలు చేసే టమాట మనం రోజూ తీసుకునే ఆహారంలో టమోటా చేర్చుకోవడం ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. టమోటాలు తినడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇంతులో తక్కువ క్యాలరీలు, వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల శరీర ఆరోగ్యానికి ఇది మంచి ఆహారం అని నిపుణులు చెబుతున్నారు. టమాటాలను రెగ్యులర్గా తింటే వాటిలోని పీచు పదార్థం ఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. తద్వారా ఆరోగ్యానికి హాని కలిగించే చిరుతిళ్లు తినడానికి అవకాశం ఉండదు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది టమాటాలో లైకోపీన్, పొటాషియం, విటమిన్ సి బిపిని నియంత్రించడంలో ఉంచుతుంది. ధమనుల పనితీరును మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడతాయి. ఇందులోని లైకోపీన్ కొన్ని రకాల క్యాన్సర్లను తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. టమాటాలో బీటా కెరోటిన్ కూడా ఉంటుంది. ఇది ప్రోస్టేట్ క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తుంది. అలాగే టమాటాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. టమాటా చర్మాన్ని రక్షించడానికి చాలా ఉపయోగపడుతుంది. టమోటాలలోని పోషకాలు 'ఫ్రీ రాడికల్స్' తటస్థీకరించడం ద్వారా, సెల్యులార్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఆరోగ్యానికి మంచిది కదా అని మరీ ఎక్కువగా తీసుకోకుండా తటస్థంగా తీసుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..